## క్లుప్తంగా

### భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఘటాల ఊరేగింపు



ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు

**చింతపల్లిరూరల్:** ముత్యాలమ్మ తల్లి జాతర మొదటి రోజు సందర్భంగా సోమవారం అమ్మవారి ఘటాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సతకంపట్టు నుంచి ఊరేగింపు సాగింది .అంతకు ముందు భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ముత్యాలమ్మ ఆలయ ధర్మకర్త సుర్ల అప్పారావు ఇంటి వద్ద నుంచి అమ్మవారి ఘటాలను భారీ ఊరేగింపుగా తీసుకువచ్చారు.పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు కమిటీ సభ్యులు పద్మనాభం, వెంకటరమణ, గిరి, శశికుమార్, గంగరాజు ,రమేష్,తదితరులు పర్యవేక్షించారు.

### సీపీఎం నేతల ప్రచారం

**ముంచంగిపుట్టు:** మండలంలోని సుజనకోట, దారెల, పనసపుట్టు పంచాయతీల్లో సీపీఎం నేతలు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కరపత్రాలను అందజేశారు.ఈ త్రినాథ్, శ్రీను,గాసి రాందొర, లైకోన్ తదితరులు పాల్గొన్నారు.

డెవలప్‌మెంట్ వాచ్



జి.మాడుగుల పాఠశాలను నాడు-నేడు ద్వారా రూ.40లక్షలతో అభివృద్ధి చేశారు. **పాఠశాలలో సుమారు 350 మంది విద్యార్థులు చదువుతున్నారు.**



నాడు-నేడు ద్వారా రూ58లక్షలతో అభివృద్ధి చేసిన పెదగరువు పాఠశాలలో విద్యార్థులు



రంపచోడవరంలో రూ.18లక్షలతో అభివృద్ధి చేసిన ఎంపీపీ పాఠశాల

# సర్కారు బడులు బాగు బాగు



**కొత్తవలస ఆశ్రమ బాలురు పాఠశాలను నాడు-నేడులో రూ.42లక్షలతో అభివృద్ధి చేశారు. ఈ పాఠశాలలో నాలుగు గ్రామాలకు చెందిన సుమారు 500 విద్యార్థులు చదువుతున్నారు.**



**గంగవరం పాఠశాలను రూ.17లక్షలతో అభివృద్ధి చేశారు. పాఠశాలలో 300 మంది విద్యార్థులు చదువుతున్నారు.**



**నాడు-నేడులో రూ.50 లక్షలతో పాడేరులోని కృష్ణాపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను అభివృద్ధి చేశారు. బడిలో సుమారు 450 మంది విద్యార్థులు చదువుతున్నారు.**

**పాడేరు/అనంతగిరి/రంపచోడవరం :** ఒకప్పుడు సర్కారు బడుల్లో చదువులంటే విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఇబ్బందులు తప్పేవి కావు. కారణం సౌకర్యాలు లేకపోవడం, భవనాలు పూర్తి స్థాయిలో లేకపోవడడం, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటం, విద్యార్థులకు మెనూ సక్రమంగా పెట్టకపోవడం వెరసీ సర్కారు బడుల్లో చదువులకు ఇబ్బందులు పడేవారు. సర్కారు బడులు నిరాదరణకు గురయ్యాయి. కానీ 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాది నుండే సర్కారు పాఠశాలల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు ద్వారా ఒక్కో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి లక్షలాది రూపాయలు వెచ్చించారు. దీంతో పాఠశాలల సకల సౌకర్యాలు సమకూర్చారు. సర్కారు పాఠశాలల రూపు రేఖలను సమూలంగా మార్చేసి కార్పొరేట్ లుక్‌ను తీసుకువచ్చారు. సౌకర్యాలే కాకుండా పూర్తి స్థాయిలో బోధన సిబ్బందిని నియమించారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేస్తూ ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు రెండు విడతల్లో పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. ప్రవేశాలు పెరిగాయి. ఉత్తీర్ణత శాతం పెరిగింది. సర్కారు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పేందుకు తల్లిదండ్రులు ఎగబడుతున్నారు. సర్కారు బడులను మార్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి తామంతా అండగా ఉంటామని విద్యార్థుల తల్లిదండ్రులు బాహాటంగా చెబుతున్నారు.



గిన్నెలకోటలో ప్రచారం చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు



అరకులోయలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ ఆనంద్‌కుమార్



దాలిగుమ్మడిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రాజుబాబు, నాయకులు



వనుగుమ్మలో ప్రచారంలో చేస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి,సర్పంచ్ మిల్కి, నేతలు



రేగులపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



చింతూరులో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు

# జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



అరగడాపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, నాయకులు



రామాలయ వీధిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ పుష్పలత, నాయకులు



కొయ్యూరులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమేష్, నాయకులు



గౌరిదేవిపేటలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



తాడేపల్లిలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు



రంపచోడవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు



కుందులూరులో ప్రచారంలో పాల్గొన్న నాయకులు



వాతంగిలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



మోతుగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు



గంగవరంలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

**అరకులోయరూరల్/హుకుంపేట/పెదబయలు/ముంచంగిపుట్టు:** అల్లూరి జిల్లాలోని అరకు నియోజకవర్గంలో అరకులోయ, హుకుంపేట, పెదబయలు మండలాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, నియోజకవర్గంలోని చేసిన అభివృద్ధి పనులను వివరించారు. పార్టీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ తనూజారాణి, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంను అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. అరకులోయ, సిర్గం, చినలబుడు పంచాయతీల్లో ఎంపీటీసీ దురియా ఆనంద్‌కుమార్, కిల్లో జగన్, రఘు, కన్వీనర్లు తిరుపతి, శివ, నర్సింగ్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు. హుకుంపేట మండలంలోని దాలిగుమ్మడిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ కూడా రాజుబాబు, జేసీస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సింహాచలం , సర్పంచ్‌లు సమిడ వెంకటపూర్ణిమ ,రేగం రమేష్, నాయకులు సూరిబాబు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.పెదబయలు మండలంలోని నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ శ్రీనుబాబు, ఎంపీటీసీ సభ్యురాలు నిర్మల, పాస్టర్ కరిదేశి బాబూరావు, లక్ష్మణరావు, కొండబాబు. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, ఎంపీపీ సీతమ్మ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్, వైస్ ఎంపీపీ భాగ్యవతి పాల్గొన్నారు.

**జి.మాడుగుల/చింతపల్లిరూరల్/కొయ్యూరు:** పాడేరు నియోజకవర్గంలో జి.మాడుగుల, చింతపల్లి, కొయ్యూరు మండలాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో, సంక్షేమ పథకాలను వివరించారు. మండలాల్లోని ప్రచారాల్లో వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీలు అనూషదేవి, రమేష్, జెడ్పీటీసీలు బాలయ్య, నూకరాజు, సర్పంచ్‌లు తదితరులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమన్నారు.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకొని మరింత సంక్షేమం, అభివృద్ధి సాధిద్దామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని కోరారు. చింతపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీలు వెంగళరావు, శారద, సర్పంచ్‌లు లోతాపండయ్య, రమణమ్మ, రమేష్‌నాయుడు, లలిత, రమణమ్మ, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, ఎంపీటీసీ సభ్యులు మోహన్‌రావు, పోట్టిక లోవ, మీనాకుమారి, , దారలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.కొయ్యూరు మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో వైఎస్ ఎంపీపీలు వెంకటరమణ, నూకాలు, మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, చింతపల్లి ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సూరిబాబు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, మహిళా విభాగ అధ్యక్షురాలు సావిత్రి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అచ్చిరాజు, సర్పంచ్ వెంకటలక్ష్మి, గిరి తదితరులు పాల్గొన్నారు

**రంపచోడవరం/మారేడుమిల్లి/వీఆర్‌పురం/ఎటపాక/కూనవరం/చింతూరు/గంగవరం/రాజవొమ్మంగి/మోతుగూడెం:** రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, మారేడుమిల్లి, వీఆర్ పురం, ఎటపాక, కూనవరం, చింతూరు, గంగవరం, రాజవొమ్మంగి, మోతుగూడెం తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు మాట్లడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిను గెలిపించాలని కోరారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకొని మరింత సంక్షేమం పొందుదామని పిలుపునిచ్చారు. రంపచోడవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి, వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కాపారపు రూతూ, అన్నవరం డైరెక్టర్ కారుకోడి పూజ, ఉప సర్పంచ్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. మారేడుమిల్లి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండలంలోని మండల కార్యదర్శి గంగరాజు, జేసీఎస్ కన్వీనర్‌అనిల్ ప్రసాద్ (బాబీ), ఏఎంసీ డైరక్టర్ దూడ స్మిత్, సర్పంచ్‌లు సోమిరెడ్డి, సోమాలమ్మ, గొర్లె అనిధీప్ కుమార్, అజమ్ షెడ్రాక్, విజమ్ తదితరులు పాల్గొన్నారు. వీఆర్ పురం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండలంలోని మండల కన్వీనర్ సత్తిబాబు, మాజీ కన్వీనర్ గోపాల్ ,జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సత్యనారాయణ,రాష్ట్ర నాయకుడు మాచర్ల గంగులు,ముత్యాల మురళి, సర్పంచ్‌లు రామారావు, జయ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు తదితరులు పాల్గొన్నారు. ఎటపాక మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కూనవరం మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు దీకొండ గంగాధర్‌రావు, అరవా వెంకట్రామారావు, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, సొసైటీ అధ్యక్షుడు కొండలరావు, హర్‌నాథ, మంజుల, లక్ష్మణ్‌రావు, పూర్ణ, మోహన్‌రావు, భరతమూర్తి తదితరులు పాల్గొన్నారు. చింతూరు మండలంలోని నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, సర్పంచ్ కారం కన్నారావు, కో-ఆప్షన్ మెంబర్ ఎండీ అక్బర్ అలీ, పార్టీ మండల కన్వీనర్ రామలింగారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ కోట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. గంగవరం మండలంలోని నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామతులసి తదితరులు పాల్గొన్నారు . రాజవొమ్మంగి మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు శింగిరెడ్డి రామకృష్ణ , పార్టీ కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, జాన్‌బాబు, కామేష్, వైస్ ఎంపీపీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. మోతుగూడెం జెన్‌కో క్వార్టర్స్ వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ ఆకేటి సీత, పాపారావు మాస్టార్, శివరామకృష్ణ, పార్వతి, వేగి రాజా పాల్గొన్నారు.